చెరువుల్లో చెయ్యేటి గలగలలు!


నీటితో కళకళలాడుతున్న నందలూరు చెరువు

మండలాల వారీగా..				
మండలం	చెరువు	సామర్థ్యం (ఎంసీఎఫ్టీ)	ఆయకట్టు (ఎకరా)	స్టేటస్
రాజంపేట	మన్నూరు	134.80	696.95	10 శాతం
రాజంపేట	తాళ్లపాక	18.03	152.58	40 శాతం
రాజంపేట	పాలెంకుంట	2.00	10.00	100 శాతం
నందలూరు	లేబాక	90.59	314.90	100 శాతం
నందలూరు	నందలూరు	68.57	392.63	100 శాతం
నందలూరు	పాటూరు	7.24	65.23	100 శాతం
నందలూరు	ఎర్రచెరువు	5.52	49.74	100 శాతం

- కళకళలాడుతున్న చెరువులు
- పెరిగిన భూగర్భ జలాలు
- రైతుల్లో ఆనందం

రాజంపేట : చెయ్యేటి పరీవాహకం దశాబ్దాల కిందటనాటి పరిస్థితిని సంతరించుకుంటోంది. ఇందుకు ప్రధానంగా చెయ్యేరులో నీటి ప్రవాహం కొనసాగడమే. రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని రెండు నియోజకవర్గాలలోని మూడు మండలాలకు చెయ్యేరు నది ప్రభావం చూపుతోంది. రాజంపేట, పెనగలూరు, నందలూరు మండలాలు ఉన్నాయి. ఈ మండలాల్లో ఇప్పుడు భూగర్భజలం ఘననీయంగా పెరిగింది. గతంలో భూగర్భజలాలు పుష్కలంగా ఉండడంతో సాగు, తాగునీరుకు ఇబ్బందులు తప్పాయి. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏయే చెరువులోకి..

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు చెరువుతోపాటు పలు ఊటకాల్వలుకు చెయ్యేటి నీటి ప్రవాహం దోహదపడుతోంది. ఇప్పటికే పెనగలూరు చెరువులోకి ఏటి నీళ్లు చేరుకుంటున్నాయి. రాజంపేట, నందలూరు మండలాల్లోని చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. దీంతో సమృద్ధిగా పంటలు పండుతాయని రైతులు చెబుతున్నారు.

మా చెరువుకు నీళ్లు



చెయ్యేరులో నీటి ప్రవాహంతో పెనగలూరు చెరువుకు నీళ్లు వచ్చాయి. నాలుగేళ్ల కిందట చెరువులోకి నీళ్లు వచ్చాయి. ఆ తర్వాత లేవు. వర్షాలతో చెరువులు అంతంత మాత్రమే. కానీ ఏటిలో నీటిని మళ్లించుకుంటే ఏడాది పాటు సాగు, తాగు నీటికి ఇబ్బందులేవు.

– కృష్ణారెడ్డి, రైతు, పెనగలూరు

ఉపాధికి ఇబ్బంది లేదు



నందలూరు కన్యలక చెరువులోకి ఏటినీళ్లు మళ్లించారు. ఫలితంగా చెరువు ఆధారపడిన మత్స్య కుటుంబాలకు ఉపాధి కలుగుతుంది. మా గ్రామంలో 30 కుటుంబాలకు వరకు మత్స్యకార కుటుంబాలు ఉన్నాయి. చెరువులో నీళ్లు ఉండటం వలన చేపలు పట్టేందుకు వీలైవుతుంది.

– పిట్టల మల్లికార్జున, నందలూరు గ్రామం

చెరువులకు జలకళ



చెయ్యేరులో నీటి ప్రవాహం కొనసాగడం వలన చెరువులకు జలకళ ఉట్టిపడుతోంది. నీటి ప్రవాహం చెరువులకు మళ్లించుకోవడం వలన చెరువులలో పుష్కలంగా నీళ్లు నిల్వ ఉంటాయి. ఫలితంగా తాగు, సాగునీటికి ఇబ్బందులు ఉండవు. నాలుగేళ్లకిందట తాము చెరువుకు చెయ్యేరు నీళ్లు మళ్లించాము.

– అరిగెమణి, కన్యకలచెరువు ఆయకట్టుదారుడు

పార్టీ బలోపేతానికి కృషి


నాయనపల్లి అనుదీప్


నడివీధి సుధాకర్


ఫయాజుర్ రహిమాన్, మహమ్మద్‌ఖాన్

రాయచోటి అర్బన్ : నాయకులు, కార్యకర్తల సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని జిల్లా వైఎస్సార్‌సీపీ నేతలు మహమ్మద్‌ఖాన్, ఫయాజుర్ రహిమాన్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం అధ్యక్షుడుగా బేపారి మహమ్మద్‌ఖాన్, మున్సిపల్ విభాగం అధ్యక్షుడుగా ఫయాజుర్ రహిమాన్‌ను నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తాము చేస్తున్న కృషిని అధిష్టానం గుర్తించి పదవులు కట్టబెట్టిందని తెలిపారు. తమ నియామకానికి కృషిచేసిన ఎంపీ మిథున్‌రెడ్డి, పార్టీ ప్రధానకార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

యువజన అధ్యక్షుడుగా శివప్రసాద్‌రెడ్డి

రైల్వేకోడూరు అర్బన్ : వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన అధ్యక్షుడిగా చిట్వేలికి మండలం నగిరిపాడుకు చెందిన ఎలగచర్ల శివప్రసాద్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ద్వారా నియామక పత్రాన్ని బుధవారం అందుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో అన్నమయ్య జిల్లా యువజన అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, చెవు శ్రీనివాసులురెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ పలువురికి పదవులు

నందలూరు : వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలానికి చెందిన పలువురికి వైఎస్సార్ సీపీ పార్టీలో పదవులు లభించాయి. వైఎస్సార్ సీపీ లీగల్ విభాగం జిల్లా అధ్యక్షులుగా నాయనపల్లి అనుదీప్ జయసింహ, బూత్ కమిటీ జిల్లా అధ్యక్షునిగా నడివీధి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా సిద్దవరం గోపిరెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రటరీగా గొబ్బిళ్ల త్రినాథ్‌లను నియమిస్తూ కేంద్ర కార్యాలయం తాడేపల్లి నుంచి ఉత్తర్వులు అందాయన్నారు. ఈ సందర్భంగా వారు ఈ నియామకానికి సహకరించిన రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి, రాజంపేట అసెంబ్లీ ఇన్‌చార్జి ఆకేపాటి అనీల్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి


మాట్లాడుతున్న హెచ్‌ఓ వనిత

చిన్నమండెం : మామిడిలో పూత, పిందే రాలిపోకుండా సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా పంటల్లో అధిక దిగుబడి సాధించవచ్చని మండల ఉద్యానవన అధికారి వనిత సూచించారు. మండల పరిధిలోని మల్లూరు గ్రామంలో మామిడి తోటలో పూత, పిందె సమయంలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై బుధవారం రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడిలో పూత తొందరగా రావాలంటే మల్టికెను 10 గ్రాముల ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. పూత సమయంలో వచ్చే తేనెమంచు పురుగు అంత్రాక్నోస్ తెగుళ్ల, పూతమడు తెగుళ్ల, బూడిద తెగుళ్ల, మసి తెగుళ్ల నివారించాలంటే మొదటి దశలో మోనోక్రోటోఫాస్ 1.6 మిలీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. రెండో దశలో ఇమిడాక్లోప్రిడ్ 0.5 మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారీతో పాటు వేప నూనె 2 మి.లీలు కలిపి ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఉద్యానవన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం


మాట్లాడుతున్న ఐఏఎల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్

రాయచోటి అర్బన్ : రాజ్యాంగం, చట్టాలపై ప్రతి ఒక్కరిలో అవగాహన ఉండాలని, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురించి కూడా విద్యార్థులకు వివరించాలని భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ కోరారు. బుధవారం పట్టణంలోని శ్రీచందన ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ఐఏఎల్ ఆధ్వర్యంలో న్యాయచైతన్య సదస్సు నిర్వహించారు. సదస్సులో ఈశ్వర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రతి విద్యార్థి తెలుసుకోవడానికి పాఠ్యాంశాల్లో రాజ్యాంగ లక్ష్యాలను చేర్చాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ఆధారంగానే దేశంలో అన్ని చట్టాలు తయారు చేస్తారని తెలిపారు. న్యాయవాది ఆనంద్‌కుమార్ మహిళల హక్కులు, రక్షణ చట్టాల గురించి, న్యాయవాది రెడ్డెయ్య ట్రాఫిక్ చట్టాల గురించి, న్యాయవాది ధనుంజకుమార్ పర్యావరణ చట్టాల గురించి, న్యాయవాదులు నాగ ముని, రవిశంకర్ ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్ట గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్రనేత కోటేశ్వరరావు, చందనశ్రీ ఒకేషనల్ కళాశాల కరస్పాండెంట్ రాజేశ్వరమ్మ, ప్రిన్సిపాల్ సుబ్బరాయయు పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో సంక్రాంతి కొత్త కాంతులు నింపాలి

ఎమ్మెల్యే ఆకేపాటి


ముందస్తు సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే ఆకేపాటి

రాజంపేట టౌన్ : ప్రజల జీవితాల్లో సంక్రాంతి కొత్త కాంతులు నింపాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఆకాంక్షించారు. రాజంపేట మండలం ఆకేపాడులో ఉన్న ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భోగి మంటవేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగువారికి అతిపెద్ద పండుగ సంక్రాంతి అన్నారు. కొత్త ఏడాదిలో తొలుత వస్తున్న సంక్రాంతి పండుగ అందరికి సిరిసంపదలు కల్పించాలని దేవుడిని కూడా కోరుకుంటున్నట్లు తెలిపారు. సంక్రాంతి సెలవుల్లో విద్యార్థులు ఆనందంగా గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు జబ్బిరెడ్డి వెంకటరెడ్డి, శంకర్‌శెట్టి పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలి

రాయచోటి అర్బన్: పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయించడం ద్వారా రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.ప్రసాద్ కోరారు. బుధవారం స్థానిక ఎన్‌జీఓ సభా భవనంలో ఏపీ రైతు సంఘం జిల్లా ద్వితీయ మహాసభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రైతాంగానికి ప్రాణాధారమైన సాగునీటిని అందించే ప్రాజెక్టు నిర్మాణం పనుల పూర్తిపై పాలకులు శ్రద్ధ చూపాలన్నారు. రాయచోటి ప్రాంత రైతాంగానికి సాగునీరందించే వెలిగల్లు జలాశయాన్ని హంద్రీ- నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు నీటితో నింపడం ద్వారా రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే వెలిగల్లు జలాశయం పెండింగ్ కాలువ నిర్మాణం పనులు పూర్తి చేయాలన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామానాయుడు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో అత్యధికంగా సాగయ్యే టమాటా పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి మాట్లాడుతూ రైతుల పంట ఉత్పత్తులను రాయచోటి మార్కెట్‌లో వ్యాపారులు తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఎక్కువ ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటుండడం దుర్మార్గమన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు, వైద్యుడు మహేశ్వరరాజు, అర్చన విద్యాసంస్థల అధినేత మదనమోహన్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా నేతలు బాలక్రిష్ణారెడ్డి, శివరామక్రిష్ణ దేవర, హరినాథనాయుడు, కేవీఎస్ నాయుడు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం


రమేష్ కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

లక్కిరెడ్డిపల్లి : ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటా.. ఎవరూ అధైర్యపడొద్దని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్ కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి మండలంలోని తన స్వగృహంలో దిన్నెపాడు గ్రామంలోని దూదేకులపల్లి, దప్పేపల్లి, లక్కిరెడ్డిపల్లి, గాలివీడు, రామాపురం మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచ్‌లు, కార్యకర్తలు రమేష్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆయనకు నూతన సంవత్సరం, ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తనపై ప్రేమ, అభిమానాలు చూపిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేశవయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోండి


టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరుతున్న బీఎంకేయూ నాయకులు

ఓబులవారిపల్లె : మంగళంపల్లి గిరిజనుల భూములను ఆక్రమించిన టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని బీకేఎంయూ నాయకులు తహసీల్దార్ శ్రీధర్‌రావును కోరారు. బుధవారం గొబ్బిరి వారి పల్లె పంచాయతీ లో రెవెన్యూ అధికారులు రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు పందుగొల్ల మణి మాట్లాడుతూ మంగళంపల్లి గిరిజనులకు ఇచ్చిన భూములు సర్వే నంబర్ 2604 /1,2604/2లో కాకర్ల మధునాయుడు కాకర్ల సర్వాణి కాకర్ల నాగమణి పేర్లతో పాసుబుక్కులు పుట్టించి ఆన్‌లైన్ చేయించుకున్న మధు నాయుడుపై చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలని కోరారు. స్పందించిన తహసీల్దార్ ఈనెల 18వ తేదీ లోపు పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. 20 తేదీలోపు రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోతే నిరాహార దీక్షలు చేపడతామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీ నరసయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు

ఎస్పీ వీఎస్‌నాయుడు


విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్పీ

రాజంపేట: మాదకద్రవ్యాలకు బానిస కావొద్దని, వాటి వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ ఉద్యమించాలని ఉభయ వైఎస్ఆర్ జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు పిలుపునిచ్చారు. రాజంపేటలో బుధవారం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అన్నమాచార్య యూనవర్సిటీకి చెందిన విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేటి సమాజంలో యువతీయువకులు మాదకద్రవ్యాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.గంజాయిని పూర్తి నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఏయూ చాన్స్‌లర్ చొప్పా గంగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఏయూ కృషి చేస్తోందన్నారు. విద్యార్థులను అన్ని రాంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ మురళి, ఏఐటీఎస్ వైస్‌చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, రిజిస్ట్రార్ డా.మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్‌పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న రైతు


ట్రాక్టర్‌ను అడ్డుకుంటున్న రైతు చెన్నయ్య

సిద్దవటం : మండలంలోని టక్కోలు పెన్నానది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను బుధవారం రైతు చెన్నయ్య అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ పెన్ననదిలో నుంచి ఇసుక తవ్వకాలు జరిపి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నా అరికట్టడంలో అధికారులు విఫలమైయ్యారని తెలిపాడు. టక్కోలుపెన్నానదిలో తమ పొలాలను ఆనుకొని ఇసుక తవ్వకాలు జరపడం వల్ల వర్షా కాలంలో పెన్నా నదిలో వరద నీరు ప్రవహిస్తున్నప్పుడు తమ భూములు వరద నీటి కోతకు గురైయ్యేప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. కడప నగరానికి అక్రమంగా ఇసుక తరలిస్తూ వేల రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారని, తమ భూములు దెబ్బతిన కుండా ఉన్నాతాధికారులైనా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు.

పీలేరు పంచాయతీ ఈఓపై చర్యలు తీసుకోవాలి

రాయచోటి అర్బన్ : పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగిని ఇబ్బందిపెడుతున్న ఈఓ గురుమోహన్‌పై జిల్లా ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పీలేరు సీపీఐ కార్యదర్శి టి.ఎల్.వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన బాధిత ఉద్యోగులు, వారి కుటుంబీకులతో కలసి కలెక్టరేట్‌లో డీఆర్‌ఓను కలుసుకుని ఈఓ గురుమోహన్ వ్యవహారశైలిపై ఫిర్యాదు చేశారు. వెంకటేష్ మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వెంకటరమణను ఈఓ గురుమోహన్ తోటి ఉద్యోగుల ముందే అసభ్యపదజాలంతో దూషించారని తెలిపారు. ఈఓ గురుమోహన్ వ్యవహారశైలిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

క్లుప్తంగా

11న లూయీ బ్రెయిలీ జయంతి

రాయచోటి అర్బన్ : రాయచోటి పట్టణంలో ఈనెల 11న అంధుల లిపికర్త లూయీబ్రెయిలీ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు అంధుల జాతీయ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.నాగేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీకళాశాలలో అంధులకు ఆటల పోటీలను నిర్వహించనున్నామని, విజేతలకు అధికారులతో బహుమతుల ప్రదానం చేస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు మండల సమావేశం

పెనగలూరు : పెనగలూరు మండల సర్వసభ్య సమావేశం గురువారం జరుగుతుందని ఎంపీడీఓ విజయారావు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు అధ్యక్షతన నిర్వహిస్తామని, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, సచివాలయ సిబ్బంది సమావేశానికి హాజరు కావాలని కోరారు.

లక్కిరెడ్డిపల్లి : మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జి.రెడ్డయ్య తెలిపారు. ఈ సమావేశాన్ని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధిహామీ పథకం, వ్యవసాయశాఖ, పౌరసరఫరాలు, రెవెన్యూ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, ఆరోగ్యశాఖ, తాగునీటి సమస్య, విద్యుత్, ఉద్యాన, రవాణాశాఖ, పంచాయతీరాజ్, వాటర్ షెడ్, అటవీశాఖ పలు రకాల శాఖల సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్నిశాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

అనంతయ్యగారిపల్లిలో పారిశుద్ధ్య పనులు

పుల్లంపేట : మండలంలోని అనంతయ్యగారిపల్లి పంచాయతీ సర్పంచ్ ఉమా ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా గ్రామంలో వీధిలైట్లు, చెత్తాచెదారం తొలగించారు. అలాగే రోడ్లకు ఇరువైపులా బ్లీచింగ్ చల్లించారు. అలాగే గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని తెలిపారు. కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

గోకులం షెడ్ల నిర్మాణ పనులు పరిశీలన

సిద్దవటం : మండంలోని వంతాటిపల్లె, మూలపల్లె, మాచుపల్లె, జ్యోతి గ్రామాల్లో గోకులం షెడ్ల నిర్మాణ పనులను ఎంపీడీఓ పణిరాజకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గోకుల షెడ్ నిర్మాణ పనులను వేగవంతంగా చేయాలన్నారు. శనివారం లోపు పనులు పూర్తి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఈనెల 11, 12, తేదీలలో ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ నరసింహులు, భాస్కర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

పెనగలూరు : పెనగలూరు మండల ఎస్టీయూ శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ ఈఓ రాజగోపాల్ రెడ్డి, సికె దిన్నె ఎంఈఓ వెంకటరామిరెడ్డి క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరించారు. ఎస్టీయూ ఆధ్వర్యంలో పదోతరగతి స్టడీ మెటీరియల్‌ను రూపొందించారు. ఈ స్టడీ మెటీరియల్‌ను నల్లపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు నీలకంటేశ్వరరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ పిల్లి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యాయులు కె. యానాదయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, కౌన్సిలర్లు ప్రభాకర్ రెడ్డి, నరసింహులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరామర్శ

పెనగలూరు : మండలంలోని ఎగువ సిద్దవరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన వీఆర్‌ఓ సిద్దవరం రమేష్ రెడ్డి మృతి చెందారు. అయితే సిద్దవరంలోని రమేష్ రెడ్డి స్వగృహంలో బుధవారం పెద్దకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొందలూరు మాజీ సర్పంచ్ ఆంజనేయులు రెడ్డి, పుల్లంపేట మండలం, అనంతయ్యగారిపల్లి కమార్ రెడ్డి, సిద్దవరం గోపిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

నివాళి

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని మద్దిరేవుల గ్రామం, జీఎంఆర్ కాలనీకి చెందిన రాజన్న (80) అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం సమాచారం తెలుసుకున్న ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మద్దిరేవుల నరేంద్రనాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరామిరెడ్డి, చిన్న వెంకటరమణ, సుబ్బయ్య, రమణయ్య, శివరామయ్య, సురేష్ రాజన్న భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితోపాటు కేశవయ్య, చక్రపాణి, ఆనంద్, ఆంజనేయులు, ధనపాల్, ప్రభుదా, నాగేంద్ర, రమేష్, మోహన్, ప్రశాంత్, ప్రవీణ్, లాజర్, చిన్నప్ప, కుమార్, గంగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

రాయచోటి : రాయచోటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు రీజనల్ మేనేజర్ మురళి నాయక్ సైకిళ్లు పంపిణీ చేశారు. బుధవారం రాయచోటి స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ ఆవరణంలో సైకిళ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతులైన ఐదుగురు విద్యార్థునులకు ఈ సైకిళ్లను అందించినట్లు బ్రాంచ్ చీఫ్ మేనేజర్ జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి

నందలూరు : మండల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని మండల అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు. అనంతరం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు నాయనపల్లి అనుదీప్, తుమ్మల భావన, మండల కో-ఆప్షన్ సభ్యులు, కరిముల్లా ఖాన్, ఎంపీటీసీలు సోమిశెట్టి సునీత, రమేష్ రెడ్డి, సుభాన్ బాష, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి సర్వం సిద్ధం

చిన్నమండెం : మండల పరిధిలోని టి.చాకిబండ గ్రామంలో వెలసిన శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లకు సర్వం సిద్ధం చేశారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం భక్తులకు ఏర్పాటు చేయనున్నారు. అదే విధంగా ఆదే రోజు స్వామి, అమ్మవార్లల కల్యాణ మహోత్సవం కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

12న సంజీవరాయస్వామి పొంగళ్లు

పుల్లంపేట : పుల్లంపేట మండలం, తిప్పాయిపల్లి గ్రామంలో కొలువైన శ్రీ సంజీవరాయస్వామి పొంగళ్లు కార్యక్రమం ఈనెల 12వ తేదీ వైభవంగా జరుగుతాయని గ్రామ పెద్దలు తెలిపారు. మగవాళ్లు పొంగళ్లు పెట్టడం ఆనవాయితీగా వస్తోంది. తిప్పాయపల్లె గ్రామంలో ప్రతి ఏడాది సంక్రాంతి ముందు వచ్చే ఆదివారం సంజీవరాయునికి పొంగళ్లు పెడతారు. సంక్రాంతి కంటే ఈ పొంగళ్ల కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవడమే కాక మగవాళ్లు ఎక్కడ ఉన్నా సంజీవరాయుడి పొంగళ్లకు వచ్చి పొంగుబాళ్లు పెడుతుంటారు.

ఎయిడ్స్‌ను నివారిద్దాం

రాయచోటి టౌన్ : ఎయిడ్స్ మహమ్మారి నివారణకు అందరం కృషి చేద్దామని అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శైలజ పిలుపునిచ్చారు. బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రంలోని రాయచోటి పట్టణంలోని డైట్ కళాశాలలో నిర్వహించిన ప్రథమ జిల్లా సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ ప్రాణాంతకం కాదని, నివారణ ఒక్కటే మార్గమన్నారు. వ్యాధిగ్రస్తులకు ఏఆర్‌టీ కేంద్రాల ద్వారా జీవితకాలం ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు హైరిస్క్ ఉన్న వారిని గుర్తించి క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీ సాక్స్ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్, పర్యవేక్షలు ప్రసాద్, జిల్లా సిబ్బంది పుల్లయ్య, సిలార్ సాబ్, ఏఆర్‌టీ సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

రాయచోటి : పేకాట ఆడుతున్న ఏడు గురిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 6,150లు స్వాధీనం చేసుకున్నట్లు రాయచోటి అర్బన్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం రాయచోటి రూరల్ మండలం, కాటిమాయకుంట–గుంటి మడుగు గ్రామాల మధ్య నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేశామని సీఐ తెలిపారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు.

అన్నదానం

రామాపురం : లయన్స్‌క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో చెన్నముక్కపల్లెకు చెందిన ఎమ్.రెడ్డి కిషోర్‌రెడ్డి, సుచరిత దంపతుల కుమార్తె హేమశ్రీ రెడ్డి ద్వితీయ పుట్టిన రోజు సందర్భంగా బండపల్లె గ్రామంలోని ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించినట్లు జోన్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ లయన్ హరీష్‌చంద్ర, దాత కుటుంబ సభ్యులు మహేశ్వర్‌రెడ్డి, శ్రీవాణి, హరీష్, వేణుగోపాల్‌రెడ్డి, సుశీల, వృద్ధాశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

రాయచోటి అర్బన్ : లయన్స్‌క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలో ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు క్లబ్ జోనల్ చైర్మన్ మహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎస్ఎన్‌కాలనీలోని శ్రీషిరిడీ సాయిబాబా మందిరంలో మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రదానం చేస్తామని తెలిపారు. పోటీల్లో పాల్గొనే మహిళలు 9966813838, 8142757233 సెల్ నంబర్లకు ఫోన్‌చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

సంక్రాంతి సెలవులను సక్రమంగా అమలు చేయాలి

రాయచోటి అర్బన్ : జిల్లాలోని అన్ని ప్రభుత్వ, యాజమాన్య పాఠశాలలు సంక్రాంతి సెలవులను సక్రమంగా అమలు చేయాలని ఏఐఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఏఐఎస్ఏ నేతలు డీఈఓ సుబ్రహ్మణ్యంకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్, కోచింగ్ సెంటర్ల యాజమాన్యాలు ప్రభుత్వం ప్రకటించిన సెలవు దినాల్లో తరగతులను నిర్వహిస్తున్నారని తెలిపారు.